## రైలు నుంచి జారి పడి ఒకరికి తీవ్రగాయాలు

కమలాపూర్, ఆగస్టు 18 : మండలంలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో రైలు నుంచి జారిపడిన మంచినీళ్ల రాకేశ్‌కు తీవ్ర గాయాలైనట్లు గ్రామస్థులు ఆదివారం తెలిపారు. గోదావరిఖనికి చెందిన రాకేశ్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్ నుంచి రామగుండం వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫారం నంబర్–2లో కాలుజారి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రయాణికులు 108కి సమాచారం ఇవ్వడంతో ఈఎంటీ ఉపేందర్, పైలట్ కుమారస్వామి క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స చేసి హుజూరాబాద్ సివిల్ ఆస్పత్రికి తరలించారు.

### రోడ్డు ప్రమాదంలో దంపతులకు..

హసన్‌పర్తి : రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలైన ఘటన ఎర్రగట్టు సమీపంలో జరిగింది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. ముచ్చర్లకు చెందిన సూరం సదానందం అతడి భార్య రమాదేవితో కలిసి శనివారం తన బైక్‌పై అంబాల నుంచి ఎర్రగట్టు వైపు వస్తున్న క్రమంలో ఎంఎస్‌ఆర్ గార్డెన్ వద్ద గుర్తు తెలియని కారు బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు 108కి సమాచారం ఇవ్వడంతో ఎంజీఎంకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## గుట్కా స్థావరాలపై దాడులు

మట్టెవాడ, ఆగస్టు 18: మట్టెవాడ పరిధిలో గుట్కా, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం గుట్కా స్థావరాలపై దాడులు నిర్వహించారు. బీరజ్ కొలారియా అనే గుట్కా వ్యాపారి ఇంట్లో మట్టెవాడ పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ అధికారులు సోదాలు చేసి రూ. 95,560 విలువైన గుట్కా ప్యాకెట్లు, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు బీరజ్ కొలారియాను విచారణ కోసం మట్టెవాడ పోలీసులకు అప్పగించారు.

### గొర్రెకుంటలో గుట్కాల పట్టివేత

గీసుగొండ: వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో అంబర్, గుట్కాలను టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. గొర్రెకుంటలోని కమర్షియల్ కాంప్లెక్స్‌తోపాటు హనుమాన్ జనరల్ స్టోర్, మహదేవ జనరల్ స్టోర్‌లో రూ. 2,49,400 విలువైన గుట్కాలను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.


హన్మకొండ : పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య


కాజీపేట : సర్వాయి పాపన్న జయంతిలో పాల్గొన్న పెద్ది వెంకట్ నారాయణ గౌడ్


ఎల్కతుర్తి : పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గౌడలు

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్


హన్మకొండ : సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఆగస్టు 18 : బహుజన వీరుడు, ఆత్మగౌరవం, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీక అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారికంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆ కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం గొప్ప విషయమని పేర్కొన్నారు. పాపన్న పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం బహుజనులందరం పోరాడుదామని పిలుపునిచ్చారు. నాయకులు పోలపల్లి రామ్మూర్తి, వెంకన్న, మహేశ్ పాల్గొన్నారు.

### పాపన్న జీవితం ఆదర్శనీయం..

పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. కలెక్టరేట్‌లో బీసీ వెల్ఫేర్ ఉప సంచాలకుడు రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ బహుజనుల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. పాపన్న జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన కళాశాల, పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీఆర్వో వైవీ గణేశ్, ఆర్డీవో వెంకటేశ్ పాల్గొన్నారు.

### ఘనంగా పాపన్న జయంతి..

కాజీపేట/ఎల్కతుర్తి/కమలాపూర్/ఐనవోలు/హసన్‌పర్తి : కాజీపేట చౌరస్తాలో సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పల్లగాని అమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మారబోయిన భద్రయ్య గౌడ్, పిల్లల కుమారస్వామి, మోడెం సురేందర్‌గౌడ్, విజేందర్‌గౌడ్, సాంబయ్యగౌడ్, యాదగిరిగౌడ్, కాటపురం రాజుగౌడ్, రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండలంలో జరిగిన కార్యక్రమాల్లో నాయకులు గొడిశాల యాదగిరిగౌడ్, రాజన్న, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, ఉట్కూరి రాములు, మాసిపెద్ది భాస్కర్‌రావు, ఉట్కూరి సురేశ్, శనిగరం వెంకటేశ్, శీలం అనిల్, డాక్టర్ రమేశ్, లోకిని సూరయ్య పాల్గొన్నారు. కమలాపూర్ బస్టాండ్ వద్ద పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ కులస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ నుంచి పనిగట్ల వరకు ద్విచక్ర వాహన ర్యాలీ తీశారు. శ్రీనివాస్, శ్రీకాంత్, ఐలయ్య, రమేశ్, సామ్రాజ్యం, కృష్ణమూర్తి, సారయ్య, భిక్షపతి, వెంకటేశ్వర్లు, రాజు, పరశురాములు, సురేశ్ ఉన్నారు. ఐనవోలు మండలంలోని నందనంలో సర్వాయి పాపన్న విగ్రహం, వెంకటాపురంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నాగరాజు పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గీత కార్మికులతో కలిసి బైక్ ర్యాలీ తీశారు. దొనికెన యాదగిరి, మాజీ ఎంపీటీసీ సత్యం, ఆంజనేయులు, కుమారస్వామి, యాకాంబ్రం, రాజు, స్వామి, ఎల్లాగౌడ్, గవాస్కర్, మండల కుమారస్వామి, రామచంద్రగౌడ్, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్, వెంకటేశ్వర్లు, సాయికుమార్ పాల్గొన్నారు. హసన్‌పర్తి మండలంలోని ముచ్చర్లలో కమిటీ కన్వీనర్ చిర్ర సుమన్ పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.


కమలాపూర్ : సర్వాయిపాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు


ఐనవోలు : నందనంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు


హసన్‌పర్తి : పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పించి నినాదాలు చేస్తున్న గౌడ సంఘం సభ్యులు

## కూడుకుపోయిన ఎస్సారెస్పీ కాల్వ

### కాల్వను శుభ్రం చేయాలని అధికారులకు రైతుల విన్నపం


తుమ్మచెట్లు, పిచ్చి మొక్కలతో ఎస్సారెస్పీ కాల్వ

ఆత్మకూరు, ఆగస్టు 18 : ఆత్మకూరు పెద్ద చెరువులోకి నీళ్లు వచ్చే గూడెప్పాడ్ ఎస్సారెస్పీ కాల్వలో తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి కనబడకుండా పోయింది. కాల్వ అక్కడక్కడ మట్టితో కూరుకుపోయింది. ఇటీవల కురిసిన వర్షాలతో అందులోకి చేరిన నీరు తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు అడ్డుగా ఉండడంతో ముందుకు సాగక దుర్వాసన వస్తున్నదని రైతులు, గ్రామస్తులు చెబుతున్నారు. కాల్వను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## సైన్స్ ల్యాబ్ ధ్వంసం


ల్యాబ్‌ను ధ్వంసమైన వస్తువులు

ఖిలావరంగల్, ఆగస్టు 18: వరంగల్ 17వ డివిజన్‌లోని స్తంభంపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించి మద్యం తాగారు. అనంతరం ల్యాబ్ రూంలోని పరికాలను ధ్వంసం చేశారు. ఫర్నిచర్‌ను చెల్లాచెదురు చేసి మద్యం సీసాలను పగులగొట్టారు. ఈ మేరకు ఉపాధ్యాయులు గీసుగొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ. 9 లక్షల విలువైన ఐఎఫ్‌బీ బోర్డులు స్కూల్‌లో ఉన్నాయని, ఈ ప్రాంతంలో పోలీసుల గస్తీ ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పరకాల నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

### హాజరైన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్లు


గౌడ కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి, ఎంపీ కావ్య

పరకాల, ఆగస్టు 18 : పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎంపీ కడియం కావ్య, హనుమకొండ, వరంగల్ జిల్లాలు కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద హాజరయ్యారు. అనంతరం మున్సిపాలిటీ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి పొంగులేటి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.

## పొలాల్లో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



శాయంపేట నుంచి ఆరేపల్లి వెళ్లేదారిలో విద్యుత్ స్తంభానికి అనుకున్న చెట్లు


ఆరెపల్లి శివారులోని పొలాల్లో వంగిన విద్యుత్ స్తంభాలు

శాయంపేట, ఆగస్టు 17 : ఆరెపల్లి శివారులోని పొలాల్లో విద్యుత్ స్తంభాలు వంగిపోయి ప్రమాదకరంగా మారాయని రైతులు వాపోతున్నారు. నిత్యం పొలం పనుల్లో నిమగ్నమై ఉండే తమకు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. కొన్ని చోట్ల పొలాల మధ్య స్తంభాలు పూర్తిగా ఒరిగి ఉన్నాయని, వానా కాలం కావడంతో గాలి దుమారంతో పడిపోయే ప్రమాదం ఉందంటున్నారు. అలాగే శాయంపేట మంచి ఆరెపల్లికి వెళ్లే దారిలో మూలమలుపు స్తంభానికి తీగలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది. చెట్ల కొమ్మలు స్తంభాన్ని పూర్తిగా కమ్మేయడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరుగకముందే చెట్ల కొమ్మలను తొలగించాలని వారు కోరుతున్నారు.

## ప్రశాంతంగా టీఆర్‌పీఎస్ ఎన్నికల పోలింగ్

శాయంపేట/ఆత్మకూరు, ఆగస్టు 18 : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్పీఎస్) ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. శాయంపేట చేనేత సహకార సంఘంలోని పోలింగ్ కేంద్రంలో ఓటర్లంతా ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, 80.23 శాతం ఓటింగ్ జరిగింది. మండల పరిధిలో 712 మంది సభ్యులు, పరకాలలో 27, నడికూడలో 25 మందితో పాటు, సభ్యత్వ నమోదు చేసుకొని జాబితాలో పేరు లేని వారు రిసిప్ట్ ఆధారంగా ఓటింగ్ వేశారు. మొత్తం 764 సభ్యులకు 625 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఓటింగ్ సరళని జిల్లా ఎన్నికల అధికారి ప్రొఫెసర్ రామస్వామి పరిశీలించారు. మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, మాజీ సర్పంచ్ రవి, సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, మాజీ ఎంపీటీసీ వావిలాల వేణు, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, రమేశ్, జలంధర్ పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరులో పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి కందకట్ల రాము పర్యవేక్షణలో నిర్వహించారు. 50శాతం ఓట్లు పోలైనట్లు చెప్పారు.


ఆత్మకూరు : ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లు


శాయంపేట : ఓటింగ్‌లో పాల్గొన్న పద్మశాలీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

## మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

న్యూశాయంపేట, ఆగస్టు 18 : మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, మోడల్ స్కూల్ టీచర్లు రౌండ్ టేబుల్ సమావేశం టీఎస్ఎంఎస్‌టీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారా శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సమావేశంలో టీఎస్ఎంఎస్‌టీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్, టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లా అ ధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీందర్ రాజు, తాటికాయల కుమా ర్, సృజన ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, డీటీఎఫ్ రా ష్ట్ర కౌన్సిలర్ రామిరెడ్డి, అయాజ్ ఖాన్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయు లు నీలాద్రి, వెంకటేశ్, రాజిరెడ్డి, అశోక్, సౌమ్య, సుఖద పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ అంతా డొల్ల..

- రైతులను మోసం చేయడం కాంగ్రెస్‌కు కొత్త కాదు
- గ్రామ స్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తాం
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఆగస్టు 18 : రాష్ట్రంలో రైతు రుణమాఫీ అంతా మోసమని, రైతులను మోసం చేయడం కాంగ్రెస్‌కు కొత్త కాదని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. ఈ మేరకు ధర్మారెడ్డి ఒక ప్రకటన విడుల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తయిందని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. గ్రామ స్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి కలెక్టర్లకు, రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శికి అందజేమస్తామన్నారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీకి 47లక్షల మంది అర్హులని ఎస్ఎల్‌బీసీ చెప్పిందన్నారు. రుణమాఫీ కోసం రూ.40వేల కోట్లు అవసరమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పగా, రూ.31వేల కోట్లకు క్యాబినెట్ ఆమోదించిందన్నారు. కానీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు మాత్రమే కేటాయించి చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, రుణ మాఫీ కావాల్సిన రైతులు 25 లక్షల మంది ఉన్నారని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ ఎగనామం పెట్టి మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి గందరగోళంగా మారిందని, ఒక వైపు రైతు బంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఏనాడు ఇబ్బందులకు గురి కాలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ఇబ్బందులు మొదలయ్యాయన్నారు. బహిరంగ సమావేశాల్లో దేవుళ్లపై ఒట్లు వేసే రేవంత్ రైతులు, ప్రజలను నపయ వంచనకు గురి చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ పాపం రైతులకు శాపం కావొద్దని, రుణ మాఫీ కాని ప్రతి రైతు వివరాలను సేకరిస్తామని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 21నగ్రామ, మండల స్థాయిలో వివరాలు సేకరించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ అయ్యే విధంగా బీఆర్ఎస్ రైతుల పక్షాన కొట్లాడుతుందని, ఇప్పటికైనా రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని గుర్తించి ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

### కార్యకర్తలను కాపాడుకుంటాం..

ఆత్మకూరు : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటుందని మాజీ ఎమ్మెల్యే చల్లా అన్నారు.ఆదివారం హనుమకొండలోని తన నివాసంలో ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నాంపెల్లి రవీందర్ కుటుంబానికి రూ. 2లక్షల విలువైన పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేస్తూ ఏదైనా కారణంతో అకాల మరణం చెందితే, ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు రావొద్దనే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి కార్యకర్తకు జీవితబీమా చేయించారన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, గ్రామ అధ్యక్షుడు శీలం సాంబయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318996

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## సాక్ష్యం చెప్పొద్దని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

భీమదేవరపల్లి, ఆగస్టు 18 : కేసులో సాక్ష్యం చెప్పొద్దని కోల సుమలత, ఆమె భర్త పోచయ్య, కుమారుడు వెంకటేశ్‌పై గొడ్డలితో దాడి చేసిన గూళ్ల రాజుపై కేసు నమోదు చేసినట్లు ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఈ నెల 17న రాత్రి గూళ్ల రాజు గొడ్డలితో ఇదే గ్రామానికి చెందిన కోల పోచయ్య ఇంటికి వెళ్లాడు. తనపై ఉన్న కేసులో సాక్ష్యం చెబితే చంపుతానని బెదిరించాడు. ఈ విషయంలో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం ఇంటికి వెళ్లిన రాజు మళ్లీ అదే రోజు రాత్రి పోచయ్య ఇంటి తలుపులను గొడ్డలితో బాదడంతో పోచయ్య తలుపులు తీశాడు. ఇంట్లోకి చొరబడిన రాజు నిన్ను చంపితే నాకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేవారు ఉండరంటూ గొడ్డలితో పోచయ్యపై దాడి చేస్తున్న క్రమంలో అతడి కుమారుడు వెంకటేశ్ అడ్డుకోవడంతో అతడి తలకు తీవ్ర గాయమైంది. అనంతరం గొడ్డలికామతో భార్యాభర్తలను చితకబాదాడు. కోల సుమలత ఫిర్యాదు మేరకు గూళ్ల రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


మాట్లాడుతున్న ఉప్పలయ్య

## హార్టికల్చర్ కార్మికులకు జీతం పెంచాలి

నయీంనగర్, ఆగస్టు 18 : కాజీపేట, హనుమకొండ, హసన్‌పర్తి మండలంలోని నర్సరీలు, డివైడర్లు, వివిధ పార్కుల్లో పని చేస్తున్న హార్టికల్చర్ కార్మికులకు రూ.15,500 వేతనం ఇవ్వాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. పబ్లిక్‌గార్డెన్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. హార్టికల్చర్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, ఇది సరికాదని, వెంటనే జీతాలు పెంచి బ్యాంకు ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ నెల 23న ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి రంజిత్, సులోచన, కోశాధికారి రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు రాజు, ఉపేందర్, లక్ష్మి, మమత, సహాయ కార్యదర్శులు ఏలియా, విజయలక్ష్మి, అశ్విని, భిక్షపతి, దయాకర్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

హసన్‌పర్తి, ఆగస్టు 18 : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. సీఐ చేరాలు కథనం ప్రకారం.. మండలంలోని బైరాన్‌పల్లికి చెందిన ముల్కలపల్లి కుమారస్వామి తను కాపలదారు అయిన తాళ్ల నర్సయ్య ఇద్దరు ఈ నెల 14న రాత్రి నాగారం చెరువు వద్దకు కాపలాకు వెళ్లి అదే రాత్రి 11:30గంటలకు తిరిగి బైకుపై ఇంటికి వస్తున్న క్రమంలో అదుపు తప్పి కిందపడిపోయాడు. అతని వెనకాల వస్తున్న నర్సయ్య కింద పడి ఉన్న కుమారస్వామిని గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఎంజీఎం దవాఖానకు తరలించాడు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.


మాట్లాడుతున్న కడారి భోగేశ్వర్

## మెడికోను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

హనుమకొండ, ఆగస్టు 18 : కోల్‌కతాలో మెడికోపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీపీటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం సుబేదారి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ.. మెడికోపై హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమ, మంగళవారాల్లో నిరసన ప్రదర్శనలకు జిల్లా కమిటీ పిలుపునిచ్చిందని అన్నారు. అదే విధంగా జోన్–1, 2లో ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం ఉద్యోగోన్నతులు చేపట్టాలన్నారు. కోర్టు కేసును త్వరగా పరిష్కరించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, కేజీబీవీ, 317 మ్యూచువల్ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, ఉపాధ్యక్షుడు స్వామి, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## డాక్టర్ హత్య హేయమైన చర్య

### మేయర్ గుండు సుధారాణి

వరంగల్ : కోల్‌కతా ఘటన తనను కలిచి వేసిందని, ప్రాణాలు కాపాడే డాక్టర్లపై ఇలాంటి ఘటన హేయమైనదని మేయర్ గుండు సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. సభ్య సమాజం తలదించుకునే ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైద్యురాలి కుటుంబానికి దేశమంతా అండగా ఉంటుందన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకురావాలని కోరారు.


కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు

## కళ్లకు గంతలతో జూడాల నిరసన

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 18: కోల్‌కతా ఘటనపై జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరసన కార్యక్రమాలు ఆదివారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఎంజీఎం ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో జూనియర్ డాక్టర్లు కళ్లకు గంతలు కట్టుకొని కేంద్రం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాల తీరుపై నిరసన తెలిపారు. పీజీ వైద్య విద్యార్థిని హత్య చేసి పది రోజులు గడిచినా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకున్న సీఎం మమత ప్రభుత్వం తీరుపై జూనియర్ డాక్టర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంజీఎం నిరసన శిబిరంలో అభయ కా భాయ్ పేరుతో నల్లబ్యాడ్జీలతో రాఖీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఐద్వా) వరంగల్ జిల్లా కమిటీ నిరసన తెలిపింది. ఎంజీఎం ప్రధాన ద్వారం ఎదుట జిల్లా ఉపాధ్యక్షురాలు విజయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రత్నమాల మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంతో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని దయ్యబట్టారు.

మరిన్ని జిల్లా వార్తలు 9వ పేజీలో..